దేశ ఖజానాకు జి.ఎస్.టీ. వెన్నెముక లాంటిది

విశాఖ ఎం.పి. శ్రీ భరత్

ఘనంగా జి.ఎస్.టి. దినోత్సవ వేడుకలు

విశాఖ సిటీ ....న్యూస్ విజన్: విశాఖపట్నం సెంట్రల్ జీఎస్టీ జోన్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జీఎస్టీ) అమలులోకి వచ్చి 8 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళ వారం వ్యవస్థాపక వేడుక నిర్వహించారు. విశాఖ లో నిర్వహించిన కార్యక్రమంలో విశాఖ లోక్‌సభ సభ్యులు ఎం. శ్రీ భరత్ ముఖ్య అతిథిగా, ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్ రాఠీ, చీఫ్ కమిషనర్ ఎంఆర్ఆర్ రెడ్డి, డైరెక్టర్ జనరల్, డీజీజీఐ ఎన్. శ్రీధర్, ప్రిన్సిపల్ కమిషనర్, రవికిరణ్ ఈదర, ఎడిషనల్ డైరెక్టర్ జనరల్, నాసిన్ లు, అలాగే అనేకమంది సీనియర్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారుఈ సందర్భంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ, జీఎస్టీ ప్రవేశపెట్టడం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఒక మిషన్ మోడ్ ప్రక్రియలో భాగమని అభివర్ణించారు. జీఎస్టీ ప్రయోజనాలను దేశ ప్రజలకు చేరవేసే పనిలో పన్ను అధికారులు మరింత చొరవ చూపాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎం.పీ. ఎం. శ్రీభరత్ దేశ ఖజానాకు పరోక్ష పన్నుల విభాగం అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, పన్నుల చట్టాల అమలులో మరింత క్రమశిక్షణ అవసరమని సూచించారు. వ్యాపారవర్గాల కోసం పన్ను దాఖలు చేసే విధానం సులభతరం చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.

సంజయ్ రాఠీ, చీఫ్ కమిషనర్ తెలిపారు.విశాఖపట్నం జోన్ కేంద్ర పాలిత పన్ను దాతల సంఖ్య 2017లో సుమారు 58,000 నుండి 2024-25 నాటికి 1.80 లక్షలకు పెరిగింది 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 25,028 కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు చెల్లించారని తెలిపారు.కమిషనర్ ఎన్. శ్రీధర్, ప్రిన్సిపల్ వందన సమర్పణ చేశారు.ఈ సందర్భంగా విశాఖపట్నం సీజీఎస్టీ కమిషనరేట్‌కు చెందిన చంద్ర బల్క్ కార్గో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మహాధన్ అగ్రిటెక్ లిమిటెడ్, మై హెూం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) టాప్ పన్ను చెల్లింపుదారులకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేయబడినవి. అంతేకాకుండా, అత్యుత్తమ సేవలకుగాను 14 మంది శాఖాధికారులకు కూడా ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది. సూపరింటెండెంట్ వి.ఎస్. పుష్కర్ పాల్గొన్నారు.

జగన్నాథుడుని దర్శించుకున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గణబాబు

పట్టు వస్త్రాలు సమర్పించిన సింహాచలం దేవస్థానం సహాయ ఈవో

విశాఖ కల్చరల్....న్యూస్ విజన్: టర్నర్ ప్రాంగణంలో దేవా దాయ ధర్మాదాయ శాఖ శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న రథ యాత్ర మహోత్సవాలు సందర్భంగా మంగళవారం నాడు శ్రీ జగన్నాథ స్వామివారు "నృసింహ" అవ తారంలో ఉన్న జగన్నాథుని విశాఖ మేయర్ పీలా శ్రీనివాస్ దర్శిం చుకున్నారు. జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ టి.అన్నపూర్ణ , ఆలయ ఈఓ టి. రాజ గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, సింహాచలం తరపున ఎఈఓ ఆనంద్ కుమార్ , ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు జగన్నాథ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్న సంతర్పణ చేయడం జరిగింది. పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం వేళ స్వామి వారి సన్నిధిలో సిహెచ్. భవ్య రాశి సారథ్యంలో చిన్న పిల్లలచే కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని అలరించింది.

3 నుంచి శ్రీ కుసుమ హరనాథ నామ సప్తాహం

విశాఖ కల్చరల్....న్యూస్ విజన్: మహానగర విశాఖ దువ్వాడ రాజీవ్ నగర్ శ్రీ కుసుమహరనాథ ఆశ్రమం లో ఈనెల జూలై 3 నుండి 10 వరకు వారం రోజులపాటు కుసుమ హర నాథ నామసప్తాహం ఘనంగా నిర్వ హిస్తున్నట్లు ఆశ్రమ అధ్యక్షులు బి.వి. బాబాజీ, కార్యదర్శి ఆర్.వి.ఎస్ రమేష్ ప్రకటనలో తెలిపారు. ఈ సం దర్భంగా 168 గంటల పాటు వివిధ భక్త బృందములతో నిర్విరామంగా షోడషాక్షరి నామ సంకీర్తన 3వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఉయ్యాల ఉత్సవం, 6వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు లోక కళ్యాణార్థం శ్రీ కుసుమహర్నాధుల లీలా కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. 3వ తేదీ ఉదయం 5:45 నిమిషాలకు ప్రారంభమయ్యే నామ సప్తాహం 10వ తేదీ ఉద యం 5:45 నిమిషాలకు ముగిస్తుంది కావున భక్తులు యావన్మంది నామ సప్తాహంలో పాల్గొని శ్రీ కుసుమహరనాధులను దర్శించుకుని తీర్థ ప్రసాదములు, అన్న ప్రసాదము స్వీకరించమని కోరారు.

4న అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సాంస్కృతిక ఉత్సవాలు

విశాఖ డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదిక

పాల్గొనే కళా కళాకారులు, కళాబృందాలు వాట్సప్ లో నమోదు

కళా ప్రదర్శనలకు ఉచిత ప్రవేశం

విశాఖ కల్చరల్...న్యూస్ విజన్: భారత స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాలు పురస్కరించు కొని ఈనెల 4న ఆదివారం విశాఖలోని డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు గురజాడ సాంస్కృతిక వేదిక గురజాడ సాంస్కృతిక వేదిక కార్యదర్శి దండు నాగేశ్వరావు అధ్యక్షులు పి.వి రమణ తెలియజేశారు. బుధవారం ఉదయం విశాఖ డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్ర సమావేశం మందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల ఇన్చార్జి జి.ఎస్ రాజేశ్వరావు,గురజాడ సాంస్కృతిక వేదిక కార్యదర్శి దండు నాగేశ్వరావు, అధ్యక్షులు పి.వి రమణ, కోశాధికారి ఆర్.ఎస్.ఆర్ మూర్తి, ప్రముఖ క్రీడాకారులు, బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు జి.వి రవిరాజు, జర్నలిజం స్కూల్ ఎన్.నాగేశ్వరావుతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్ ఆవిష్క రించారు. సమావేశంలో ఈనెల 4 నిర్వహించే సాంస్కృతిక కార్య క్రమాల వివరాలు వారు వెల్లడించారు.

ఈ సందర్భంగా అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల బాధ్యులు రాజేశ్వరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఘనంగా నిర్వహించాలని భావించి ఈనెల 4 తేదీ ఉదయం మెడికల్ క్యాంపు, విశాఖలోని 40 స్కూళ్ళలో స్వాతంత్రోద్యమంలో అల్లూరి పాత్రపై వ్యాసరచన పోటీలు, మధ్యాహ్నం నుండి అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గురజాడ వేదిక కార్యదర్శి దండు నాగేశ్వరావు మాట్లాడుతూ అల్లూరి 128వ జయంతి ఉత్సవాల్లో నగరంలోని గాన, కళాబృందాలన్నింటిని భాగస్వాములుగా చేయాలన్న లక్ష్యంతో గత 20 రోజులుగా వారందర్నీ కలిసి ఉత్సవ వివరాలు తెలియజేశామన్నారు. 4న సాయింత్రం నాలుగు గంటల నుండి

అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో వివిద కళారూపాలతో 200 పైగా కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. మాజీ కార్పొరేటర్ జి.వి రవిరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జయంతిని ఇంత ఘనంగా నిర్వహిస్తున్న అల్లూరి విజ్ఞాన కేంద్రం, గురజాడ సాంస్కృతిక సంస్థ వేదికలు ఎంతైనా అభినందనీయమని,ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.సంస్థ అధ్యక్షులు పి.వి రమణ మాట్లాడుతూ ఈ సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొనే అందరకీ పతకాలు, ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలు అందజేస్తామన్నారు. కోశాధికారి ఆర్ .ఎస్ ఆర్ మూర్తి మాట్లాడుతూ ఎంతో ఘనంగా నిర్వహించబోతున్న ఈ సాంస్కృతిక కార్యక్రమానికి విశాఖ నగర ప్రజలంతా పెద్ద ఎత్తున హాజరై తిలకించవల్సిందిగా విజ్ఞప్తి చేశారు.జర్నలిజం స్కూల్ చైర్మన్ ఎన్.నాగేశ్వరావు ఇలాంటి సాంస్కృతిక కళారూపాలు ప్రజల్లో ముఖ్యంగా యువతలో మంచి ఆలోచనలకు దారి తీస్తాయని అన్నారు. మంచి అంశాలతో వస్తున్న ఈ కళారూపాలు సమాజ అభివృద్ధి ఎంతైనా ఉపయోగపడ్తా యన్నారు. 4న జరిగే ఉత్సవాలో పాల్గొనుటకు కళాబృందాలు, కళాకారులు తమ పేర్లను ఫోన్, వాట్సాప్ ద్వారా 949075066, 9704134498, 9247798787 ఈ ఫోన్ నెంబర్లకు తెలియజేసి తమ పేర్లు రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నా మన్నారు. ప్రజలందరికీ ప్రవేశం ఉచితమని తెలిపారు.

5న 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ'

కూటమి మేనిఫెస్టో గుర్తుకు చేస్తూ నిరసన

విశాఖ సిటీ....న్యూస్ విజన్: ఈ నెల 5న ఉదయం 9:30కు విశాఖ వెంకజిపాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' పేరుతో కూటమి ప్రభుత్వ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఒక నిరసన కార్యక్రమం నిర్వహించా లని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు ఇటీవల విశాఖ కృష్ణ కాలేజ్ రోడ్డులో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు గ అధ్యక్షతన విశాఖ పట్నం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 5 న ఉదయం 9:30 కు వెంకజిపాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకుతెస్తూ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే పార్టీని జిల్లా స్థాయి నుంచి వార్డు గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లి బాధ్యత మన అందరి పైన ఉందని పార్టీ శ్రేణులకు తెలిపారు. ఆ దిశగా పార్టీని వ్యవస్థీకృతంగా నిర్మాణం చేసి రాబోవు రోజుల్లో పార్టీ శ్రేణులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ , మొల్లి అప్పారావు , మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య , డిప్యూటీ కటామురి సతీష్, పార్టీ కార్యాలయం లో పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ, పెర్ల విజయ్ చంద్ర, పోతిన శ్రీనివాసరావు, ఎస్.ఎన్.కె. మహంతి పార్టీ ముఖ్య నాయుకులు కోలా గురువులు, ఉరుకూటి అప్పారావు, పివిఎస్ఎన్ రాజు (పుడా రవి), డాక్టర్ సి.ఎం.ఎ జహీర్ అహ్మద్, బానాల శ్రీనివాసరావు, గొలగాని శ్రీనివాస్, నడిపంపల్లి కృష్ణ రాజు, గంగ్రెడి శ్రీనివాస్, ముచ్చల సురేష్, ద్రోణంరాజు శ్రీ వాస్తవ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, న్యూస్‌విజన్: కూటమి ప్రభుత్వము అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీకాకుళం రూరల్ మండలం నైర పంచాయతీ వెంకటాపురం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధిని వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే, వైకాపా నేతలు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే దైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్యకు వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

2 లక్షల మందికి త్వరలో భాగస్వామి పింఛన్లు

ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

బొండపల్లి, (విజయనగరం), న్యూస్ విజన్: రాష్ట్రంలో సుమారు 2 లక్షల మందికి త్వరలో భాగస్వామి (స్పౌస్) పింఛన్లను మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. బొండపల్లి మండలం అంబటివలసలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి మంత్రి శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. ముందుగా విభిన్న ప్రతిభావంతులు గ్రంధి స్వాతి, పి.ఇందిర, పాలూరు తేజ, తాళ్లపూడి దమరులక్ష్మి తదితరులకు వారి ఇళ్లకు వెళ్లి రూ.6వేలు చొప్పున పింఛన్ అందజేశారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, 2019 నుంచి 2024 మధ్య మరణించిన పింఛన్‌దారులు (భార్య లేదా భర్త) పింఛన్‌ను వారి జీవిత భాగస్వామికి ఇవ్వడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇటువంటి సుమారు 2 లక్షల పింఛన్లను త్వరలో మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 62.82 లక్షల మందికి రూ.2,712 కోట్లు పింఛన్ రూపంలో చెల్లిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 2,70,847 మందికి రూ.114.84 కోట్లను చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లను ఉచితంగా

అందిస్తున్నామని తెలిపారు. పేద పిల్లల చదువు కొనసాగేందుకు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో మన రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా దూసుకుపోతోందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, డిపిఎం రవికుమార్, ఎంపిడిఓ గిరిబాల, తాహసీల్దార్ రాజేశ్వర్రావు, ఏపిఎం కె.పెంటంనాయుడు, కొరాడ కృష్ణ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

తాటిపూడి నీరు విడుదల

గంట్యాడ (విజయనగరం), న్యూస్ విజన్: తాటిపూడి జలాశయం నుంచి సాగు నీటిని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ బుధవారం విడుదల చేశారు. అనంతరం గంట్యాడ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మధుపాడ వద్ద విశాఖ జీవీఎంసీ నిధులతో నిర్మించిన రహదారులను మంత్రి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, విజయనగరం డిసిసిబి చైర్మెన్ కిమిడి నాగార్జున, ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

చీడికాడ, న్యూస్‌విజన్: రైతులు వ్యవసాయ అధికారులు సూచనలను పాటించాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి కోరారు మండలంలో బైల పూడి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ లో రైతులు వేసే పంటలకు వ్యవసాయ అధికారులు సూచన పాటించి పంటలు వేయాలను కోరారు నారమడులు శుభ్రపరిచి విత్తనాలు వేయాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాడి నాగరత్నం ప్రసాద్ సచివాలయం వ్యవసాయ సహాయకులు సాయి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బి రాము కె ప్రసాదు పి కోటేశ్వరరావు డీలరు జె సత్తిబాబు రైతులు పాల్గొన్నారు

నూకాంబిక దేవస్థానం నూతన ఇంచార్జ్ ఈవోగా సుధారాణి బాధ్యతలు స్వీకరణ

శుభాకాంక్షలు తెలిపిన పాలకవర్గ సభ్యులు..

అనకాపల్లి, న్యూస్ విజన్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం నూతన ఆలయ ఇంచార్జ్ ఈవోగా కేవెల్ సుధారాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఆమె ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వాదం చేశారు. కాగా ప్రస్తుతం ఆమె దేవదాయ ధర్మాదాయ శాఖ అనకాపల్లి జిల్లా సహాయ కమిషనర్‌గా విధులు నిర్వహి స్తున్నారు. దీంతోపాటు నూకాంబిక ఆలయ ఇంచార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు సుధారాణి చేపట్టారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పి.వి.ఎన్. మాధవ్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రంగస్థలం, న్యూస్‌విజన్: బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులై మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన పీవీన్ మాధవ్ ని ఎచ్చెర్ల బీజేపీ ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం సాలువతో సత్కరించి శు భాకాం క్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే ఈశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో పి.వి.ఎన్ మాధవ్ ఆధ్వర్యంలో బిజెపి మరింత బలోపేతం అవ్వాలని ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు ఆకాంక్షించారు.

రేవల్లపాలెం రహదారిని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే గంటాను కోరిన గ్రామస్తులు

మధురవాడ, న్యూస్‌విజన్: మధురవాడ నుండి బక్కన్న పాలెం వెళ్లే దారిలో రేవల్లపాలెం రహదారిలో ప్రయానించే వారు ఆ రహదారిలో పెద్ద పెద్ద గోతులు పడడం వల్ల ప్రమాదాలు బారిన పడి దివ్యాంగులుగా మారుతున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి రేవల్ల పాలెం రహదారిని అభివృద్ధి చేయండి అంటూ వేడుకుంటున్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన లబ్ధిదారులకు టి.డి.ఆర్. లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. బుధవారం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాస్ రావు ని గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందచేసి విజ్ఞప్తి చేసారు. ఏ కార్యక్రమంలో రేవల్లపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీల్లో యాజమాన్యం నిర్లక్ష్యంతో భారీ ప్రమాదాలు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు

యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. తనిఖీలు పెంచాలి

విశాఖ సిటీ...న్యూస్ విజన్: ఏపీ రాష్ట్రంలో ఫార్మా కంపెనీలలో యాజమాన్యం నిర్లక్ష్యంతో భారీ ప్రమాదాలు సంభవిస్తున్నాయని, పెద్ద ఎత్తున కార్మికులు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వైఖరి మాని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని,తనిఖీలు పెంచాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు డిమాండ్ చేశారు. బుధవారం జగదాంబ సెంటర్ సిఐటియు ఆఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ వద్దనున్న "సిగాచి ఫార్మా" లో గత నెల జూన్ 30న రియాక్టర్ పేలి 40మంది మరణించారని,మరో 50మంది తీవ్రంగా గాయపడ్డారని,కార్మికుల శరీరాలు తునాతునకలై వంద మీటర్ల దూరంలో పడ్డాయని,మూడంతస్థుల భవనం కూలిపోయిందన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం యస్. ఇ. జెడ్లో 'ఎషన్షియా ఫార్మా' ప్రమాదంలో 17మంది మరణించారని, గత సంవత్సరంలో అనకా పల్లి జిల్లాలో మరో 11 ప్రమాదాలలో 32 మంది మరణించారని వాస్తవాలు వెల్లడించారు.దక్షిణకొరియాకు చెందిన ఎల్.జి. పాలిమర్స్ ప్రమాదంలో 15 మంది దారుణంగా చనిపోయారన్నారు. ఈ ప్రమా దాలన్నింటిలోనూ యాజమాన్యాల నిర్లక్ష్యమే ప్రధాన కారణ మన్నారు.కాని యాజమాన్యాలు ఒక్కరిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శిక్షించలేదని ఆరోపించారు. పైగా ఎల్.జి. పాలిమర్స్ కంపెనీకి తిరపతి జిల్లా శ్రీసిటీలో సన్మానం చేసి కంపెనీ పెట్టించారన్నారు. ఫార్మా రసాయన కంపెనీలు 'ప్రమాద పరిశ్రమల' జాబితాలో ఉన్నా

"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరుతో తనిఖీల పద్ధతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తివేశారని విమర్శించారు.కార్మికులు, యూని యన్లు ఫిర్యాదు చేసినా తనిఖీలు చేయరాదని, ఢిల్లీ నుంచి అను మతి ఉంటేనే తనిఖీలు చేయాలనే పద్ధతిని అమలు చేస్తున్నారని ఆరోపించారు. 'కృత్రిమ మేధస్సు' (ఎఐ)ను ఉపయోగించి ప్రమా దాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు అరికట్టలేరని ప్రశ్నిస్తున్నా మన్నారు. ఫార్మా కంపెనీల్లో వాడే రియాక్టర్లు విస్ఫోటనంతో సమానమన్నారు. రియాక్టర్లు కాలం చెల్లనవి వాడుతున్నారని తెలిపారు. రసాయినాలు ఫ్రెష్ 99శాతం ఉండాలని కానీ ముందు వాడిన రసాయినాలు (రికవరీ) వాడడం వల్ల, ముఖ్యంగా ప్రెజర్ రియాక్టర్లలో ఈ ప్రమాదాలు తీవ్రంగా ఉంటున్నాయన్నారు. ఈ ప్రమాదాలు జరిగినప్పుడే అధికారులు, హడాహుడి చేస్తున్నారన్నారు. యాజమాన్యాల నిర్లక్ష్యం ఉన్నా నివేదికలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. తీవ్ర ప్రమాదాలు జరిగితే ఆ కంపెనీలు మూసివేయాలి. తిరిగి వారికి అనుమతులు తిరస్కరించాలన్నారు. "సేఫ్టీ ఆడిట్" కంటితుడుపు చర్యలాగా మిగిలిందన్నారు. ఫార్మాసిటీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస్, మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన తర్వాత నష్టపరిహారంతో ప్రభుత్వాలు సరిపెడుతున్నాయనీ విమర్శించారు. ప్రమాదాల స్థలానికి ఫైర్ ఇంజన్ల "సిగాచి"కి 40 కిలోమీటర్ల దూరం నుంచి రావాల్సి వచ్చిందని, మన రాష్ట్రంలో కూడా ఇటువంటి పరిస్థితులు ఉన్నాయన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో నాణ్యమైన బర్న్స్ యూనిట్ ఒక్కటి లేదన్నారు.విశాఖ స్టీల్లో గతంలో ఉన్నది కూడా నేడు మూసివేశారన్నారు. ప్రతి ఫార్మా వద్ద ఒక బర్న్స్ యూనిట్ ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉండాలని డిమాండ్ చేశారు.ఫార్మాసిటీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు గనిశెట్టి సత్యన్నారాయణ ఫార్మా కంపెనీలు పెట్టించే శ్రద్ధ, ఆ కంపెనీల్లో పనిచేసే కార్మికులపై ఈ ప్రభుత్వాలకు లేకపోవడం బాధాకరమన్నారు. ఎక్కువ ఫార్మాకంపెనీల్లో వలస కార్మికులతో పనులు చేయిస్తున్నారని, 12 గంటల పని, విశ్రాంతి లేకుండా పనిచేయిస్తున్నారని విమర్శించారు.నైపుణ్యం లేని కార్మికులను కూడా ఉపయోగించడం కూడా ప్రమాదకరమన్నారు. ఫ్యాక్టరీ చట్టాలను తుంగలో త్రొక్కి లేబర్ కోడ్లు తెచ్చారన్నారు.వీటికి వ్యతిరేకంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికుల లోకాన్ని కోరుతున్నామన్నారు.